శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కామాక్షితాయి హుండిలెక్కింపు



**బుచ్చి ఆగస్టు 16 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి హుండి లెక్కింపు బుధవారం నిర్వహించారు. 23.5.2023 నుండి16.8.2023 వరకు అనగా 86 రోజలకు గాను హుండిలెక్కింపు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. హుండిలెక్కింపు ద్వారా మొత్తం 4501335 ఆదాయ వచ్చినట్లు తెలిపారు. యుఎస్ఎ డాలర్48, సౌదీ అరేబియా రియాల్ 52, యూఏఈదిరామ్ 10, సౌతాఫ్రికారాండ్ 100, సింగపూర్ డాలర్ 10, బంగారం వస్తువులు 161 గ్రాములు 800 మిల్లీ గ్రాములు వెండి వస్తువులు 506 గ్రాముల 8 వందల మిల్లీగ్రాములు భక్తుల శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. అన్నదానం హుండి లెక్కింపు ద్వారా 194173 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. పటిష్టమైన నిఘా మధ్య దేవాదాయ కమీషనర్ సమక్షంలో ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు సమక్షంలో పకడ్బందిగా హుండి లెక్కింపు చేశారు. ఈలెక్కింపులో దేవస్దానం అన్ని విభాగాలకుఅధికారులు, సిబ్బంది, బ్యాంకు అప్రైజర్, ఆలయ సిబ్బంది, పోలీస్‌వారు స్దానిక బ్యాంకు అధికారులు మరియు విద్యాసాగర్ కృష్ణ, ఆద్వర్యంలో స్టేట్‌బ్యాంకు ఆప్ ఇండియా రిటైడ్ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## సచివాలయ కన్వీనర్లు విజయానికి వారధులుగా పనిచేయాలి



**ఆత్మకూరు, ఆగస్ట్16ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి అందజేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులను సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికి సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలసి వివరించి రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు వారధులుగా పనిచేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని 93 సచివాలయాలకు సంబంధించిన సచివాలయ కన్వీనర్లతో, వైసిపి నాయకులతో, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు సింగసాని గురుమోహన్‌తో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019లో ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టే నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అత్యంత క్లిష్టపరిస్థితుల్లో ఉందని ఆయన రెండేళ్ళ పాలనలో అందరికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచేలా చేశారన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ జీవన ప్రమాణాల పెంపు, చెప్పాడంటే ఖచ్చితంగా చేస్తాడనే భరోసా ప్రజలందరికీ కల్పించి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా నెం 1 స్థానంలో నిలిపారని, కరోనా వలన ప్రపంచమంతా అతలాకుతలమైన సమయంలో కూడా పేద ప్రజలకు ఎక్కడా తాను చేస్తానన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిలుపుదల చేయకుండా పాలన కొనసాగించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటి వరకు 800కోట్లు, అభివృద్ధి పనుల కింద 200కోట్లు నిధులు మంజూరుచేశారని, నియోజకవర్గానికి 1000కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజలందరిలోకి మరింతగా తీసుకెళ్ళి రానున్న ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తాను ఇచ్చిన మాట ప్రకారం సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల కోసం పార్టీ సొంత నిధులను వెచ్చించి భీమా సౌకర్యం కల్పిస్తున్నారని, సచివాలయ కన్వీనర్లు భీమాను దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించి సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు తప్ప భీమా సౌకర్యం కల్పించేలా చూడాలని కోరారు.

## వీవోఏ వెంకటలక్ష్మి మాకు వద్దు



**కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో పొదుపు సంఘాలకు వీవోఏగా పనిచేస్తున్న వెంకటలక్ష్మి తాము గిరిజనులమని, అనేక మార్లు ఇబ్బంది పెడుతుందని, సమావేశాలు కూడా మా ఇళ్ల దగ్గర కాకుండా ఆమె ఇంటి దగ్గరే రోడ్డు పైనే కూర్చోబెట్టి సమావేశాలు పెడుతుందని, ఇటువంటి వీవోఏ మాకు వద్దని మొత్తం గుమ్మలదిబ్బలోని పొదుపు గ్రూపులన్నీ సమావేశాలు ఏర్పాటు చేసుకుని వీవోఏగా వెంకటలక్ష్మి వద్దని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా సంఘబంధం అధ్యక్షురాలు వై. మమత, తదితరులు మాట్లాడుతూ వీవోఏ వెంకటలక్ష్మి ఇంటికి వెళ్తే అక్కడ ఆమె భర్త మమ్మల్ని అనేకమార్లు దుర్భాషలాడారన్నారు. మా పొదుపు సంబంధించిన పుస్తకాలు రాయమంటే మాకు ఎంతోకొంత ఇస్తేనే రాస్తానని నిత్యం వేధించేదన్నారు. రుణాలు కావాలంటే కమీషన్లు ఇస్తేనే రుణాలు మంజూరు చేస్తుందన్నారు. గతంలో మేము పెట్టిన పొదుపు సభ్యుల సంతకాలను అడ్డుగా పెట్టుకుని జిల్లా అధికారులకు పిర్యాదు చేయడం ఎంతవరకు సబబన్నారు. ఇటువంటి డబ్బులు తినే వీవోఏ మాకు వద్దని ఆమెను తొలగించి కొత్త వీవోఏను నియమించుకోవాలని మేము తీర్మానించుకున్నామన్నారు. ఏ రుణాలు పెట్టాలన్నా కమీషన్ ఇస్తేనే పెట్టేదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా అధికారులు మా బాధను ఆలకించాలని మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం కోశాధికారి బుజ్జమ్మ, పొదుపు సంఘం లీడర్లు ఉన్నారు.

## విద్యుత్ కార్మికుల ఆందోళనపై ప్రభుత్వ నిర్భంధాన్ని ఆపాలి

**ఉలవపాడు, ఆగస్టు16, ప్రభాతవార్త** ప్రాణాలను ప్రణంగా పెట్టి ప్రజలకు వెలుగునిచ్చే విద్యుత్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 17న చలో విజయవాడ పిలుపునిచ్చారు. చలో విజయవాడ కార్యక్రమంపై వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం క్రూరమైన నిర్భందాన్ని అమలు చేయటాన్ని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్ తీవ్రంగా ఖండించారు. వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ (ఏపియస్‌పిఈజేఏసి) రాష్ట్ర ప్రభుత్వానికి లొంగిపోయి చేసుకన్న ఒప్పందం విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీర్లు అందరికీ హాని కలిగిస్తుందని, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి లొంగిపోయి విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు చేసిన ద్రోహానికి నిరసనగా ఈ నేపథ్యంలో ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీవిద్యుత్ ఉద్యోగుల కాంట్రాక్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 17న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యుత్ కార్మిక ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళనకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## తోపుడు బండి, ట్రైసైకిలు అందజేసిన ఇంటూరి

**కందుకూరు ఆగస్టు 16, ప్రభాతవార్త** కందుకూరు మండలం దొండపాడుకుచెందిన దివ్యాంగురాలు పాలపల్లి శేషమ్మఅనారోగ్యంతో బాధపడుతూ ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమాచారం అందుకున్న కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మూడు చక్రాల సైకలును బహుకరించారు. అలాగే ఓగూరు నివాసి అరివేణి సాంబయ్య నిరుపేద జీవనోపాధినిమిత్తం తోపుడు బండిని అందచేసి తన దాతృత్వాని నాగేశ్వరరావు చాటుకున్నారు. కందుకూరు టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలోసీనియర్ నేతలు బుస్సా రెడత్తి, కృష్ణారెడ్డి, పచ్చవ తిరుపతస్వామి, యువత అధ్యక్షుడురావుల రవి, అప్పనబోయిన వెంకటేశ్వర్లు, చక్రవర్తులు విజయకుమార్ తదితరులు ఉన్నారు.

## రెండు కుటుంబాల మధ్య ఘర్షణ...ముగ్గురికి గాయాలు

**జలదంకి, ఆగస్ట్16, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతి అగ్రహారగ్రామ జువ్విచెట్టుపాళెం, 9వమైలుకు చెందిన రెండుకుటుంబాలమధ్య ఘర్షణ జరిగింది. ఈసంఘటనలో ముగ్గరికి గాయాలైనాయి. పోలీసుల కథనంమేరకు రెండు దళిత కుటుంబాలమధ్య గొడవలు వున్నాయి. పిల్లల సంరక్ష ణ విషయమై, చర్చలు వాదోపవాదాలు జరిగిన నేపద్యంలో బుధవారం పి మహేష్ వర్గం జి మాలకొండయ్య నివాసానికి వెళ్ళి ప్రశ్నించడం వంటివాటితో ఇరువర్గామధ్య ఘర్షణ జరిగి ఒకరిపై ఒకరు కర్రలు, రాడ్లతో దాడిచేసుకున్నారు. దీంతో మహేష్ వర్గానకి చెందిన ప్రవీణ్, నవీన్, కార్తీక్‌లకు తలపై గాయాలైనాయి. విషయం తెలుసుకున్న ఎస్.ఐ ఆదిలక్ష్మి తన సిబ్బందితో హుటాహుటిన గ్రామానికి వెళ్ళి విచారణ చేపట్టింది. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# నెలాఖరులోపు వంద ఇళ్లు పూర్తి చేయాలి





**వెంకటాచలం ఆగస్టు 16 ప్రభాతవార్త** ఈనెలఖరులోగా వంద ఇళ్లను ప్రారంభోత్స వానికి సిద్దం చేయాలి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ గృహ నిర్మాణశాఖదికారులకు సూచించారు. వెంకటాచలంలోని జగనన్న లేవుట్‌ను పరిశీలించారు. గృహ నిర్మాణానికి కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేయలన్నారు. లబ్దిదారులకు సకాలంలో హౌసింగ్ బిల్లు చేల్లించాలన్నారు. సిమెంట్ స్టీల్ ఇసుక, అందజేయటం జరుగుతుందని మంజూరైన లబ్దిదారులు ఇళ్ల నిర్మించకోవలని సూచించారు. జగనన్న కాలనీలకు నీళ్ల, కరెంట్ రోడ్డు విద్యుత్ సమస్యలు లేకుండా అదికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కనుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు విద్య విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. బడి ఈడు పిల్లలందరులను తప్పని సరిగా బడికి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయలకు కలెక్టర్ సూచించారు. కంటేపల్లిలోని సచివాలయాన్ని తనీఖీ చేసి ప్రజలకు సచివాలయ ద్వారా అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుచుకున్నారు. ఆయన వెంట హౌసింగ్ అదికారులు, తహాశీల్దార్ కృష్ణ, ఎంపిపిడివో రమేష్ అదికారులు పాల్గోన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే ఓటర్ల జాబితా



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకే ఓటర్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, ఎవరి ప్రలోబాలకు లొంగేదేలేదని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో వివిధ పార్టీల నేతలు, నియోజకవర్గంలోని తహశీల్దార్లతో, సూపర్‌వైజర్లతో బుధవారం ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బిఎల్‌వోలు పారదర్శకంగా జాబితాను రూపొందించాలన్నారు. కొత్తగా ఓటర్లను నమోదు చేయడం, డబల్ ఎంట్రీలను తీసివేయడం, చనిపోయిన వారి పేర్లు తొలగించడం తదితర విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. బిఎల్‌ఎల పాత్ర ఏ మేరకు వుందో తెలియజేశారు. ఆర్డీవో సమక్షంలోనే టిడిపి, వైసిపి నేతలు కొన్ని నిమిషాల పాటు ఘర్షణ పడ్డారు. ఆర్డీవో అందరికి సర్దిచెప్పి పారదర్శకతతో కూడిన జాబితాను రూపొందిస్తామన్నారు. ప్రలోబాలకు లొంగకుండా ఎన్నికల నియమ నిబంధనల మేరకు జాబితాను రూపొందించాలని టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు తన వాదనను వినిపించారు. వైసిపి నేతలు పందిటి కామరాజు, కనపర్తి రాజశేఖర్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డిలు బ్రతికి వున్న వారిని చనిపోయినట్లుగా ఫిర్యాదు చేసిన ఘనత టిడిపి నేతలకే దక్కిందని వారు ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, వైసిపి, టిడిపి, సిపియం, సిపిఐ, జనసేన, తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

# జొన్నవాడ ఎస్‌టి కాలనీలో న్యాయవిజ్ఞాన సదస్సు




**బుచ్చి ఆగస్టు 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో ఎస్‌టి కాలనీ లో హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు నెల్లూరు జిల్లా న్యాయసేవా అధికార సంస్ద చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్ద కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి ఆద్వర్యయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్ద కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి మాట్లాడుతు న్యాయ సహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టడమే కాకుండా అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈఖర్చును భరించలేరని, పేదరికం, సామాజికంగాను ఆర్థికంగాను వెనుకబాటు తనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునిక న్యాయపాలన అందుబాటులో లేదు అయితే 39రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్ట ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్ష్యరాస్యులకు అంగవైఖల్యం ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈదిశలో 1987 వసంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్దల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయసేవ అధికార సంస్దలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించినట్లు ఆమె తెలిపారు. 2007 వ సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమచట్టాలు అమలులోని కి వచ్చిందని అలాగే ఏమైనా సమస్యలు ఉంటే జిల్యా న్యాయసేవాఅధికార సంస్దను సంప్రదించవచ్చునని తెలిపారు. ఎంపిడిఒ మేముల పెంచలశ్యామ్, ఐటిడిఏ అధికారి ప్రమీల, డిప్యూటి తహసిల్దారు విజయ్, ఏఎస్ఐ విశ్వనాదరావు, పారా లీగల్ వాలింటరీ సురేంద్ర, పసల వేణుగోపాల్ పాల్గోన్నారు.

# గండిపాళెం వైద్యశాలను తనీఖి చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**ఉదయగిరి ఆగష్టు 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలలో అతిసార, విషజ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు ప్రవేటు వైద్యశాలలకు క్యూ కడుతున్నారని ప్రభుత్వ వైద్యశాలలకు పేదవారికి వైద్యం అందడం లేదని పలువురు ఆరోపణలు చేసిన నేపద్యంలో ఆయన పలు ఆసుపత్రులను ఆఖస్మికంగా తనీఖి చేయడం జరిగిందని తెలిపారు. గండిపాళెం వైద్యశాలను సందర్శించిన ఆయన వ్యాధిగ్రస్తులకు వైద్యసిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటు గ్రామాలలో మురికినీరు గుంటలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. బ్లీచింగ్ లాంటి పదార్ధాలు ఉపయోగిస్తు లార్వాలను నాశనం చేయాలని అన్నారు. ప్రజలలో విషజ్వరాలను ప్రబల కుండా తగు జాగ్రత్తలు వెంటనే చేపట్టి మందులు పంపిణి చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో గండిపాళెం ఆసుపత్రి డాక్టర్ శివకల్పన, వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# పారిశ్రామిక రంగాలపై విద్యార్ధులకు అవగాహన



**ముత్తుకూరు, ఆగస్టు16, ప్రభాతవార్త** పారిశ్రామిక రంగాల వారిపై విద్యార్ధులకు అవగాహన కల్పనలో భాగంగా ఆదాని ఉడాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం ముత్తుకూరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ఆదాని విద్యామందిర్ విద్యార్ధులకు కృష్ణపట్నం పోర్టులో పాటు ఆదాని విల్‌మార్ కంపెనీలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్ధులు సందర్శించారు. విద్యార్ధులకు పారిశ్రామిక రంగాల వారిపై ఆసక్తి నిర్వహణ తదితర విషయాలపై అవగాహన కల్పించేందుకు ఆదాని ఫౌండేషన్ కృషి చేస్తుందన్ని ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. పోర్టు సీఈఓ జిజె రావు, సిఓఓ సంజయ్ కొత్త, సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉడాన్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులు కళాశాల విద్యార్ధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా ఆదాని విద్యామందిర్ చెందిన 56మంది విద్యార్ధులకు కృష్ణపట్నం పోర్టుతో పాటు ఆదాని విల్మార్‌ను సందర్శించడం పరిశ్రమలపై అవగాహన కల్పించారు. డిశంబర్ 2010లో ముంద్రాలో ఉడాన్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించిన తర్వాత 2016-17లొ హాజీరా(గుజరాత్), కవాయ్(రాజస్థాన్), తిరోరా(మహారాష్ట్ర), ధమ్రా(ఒడిశా), ఉడిపి(కర్ణాటక)లలో దీనిని ప్రవేశపెట్టారు. జూలై 2023వరకు 4లక్షల మంది విద్యార్ధులు ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌బాబు, మహేష్, విశాల్‌కుమార్‌జైన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఓటర్ల జాబితా స్వస్థీకరణపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం

**బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త** బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 17వ తేదిన ఓటర్ల జాబితా స్వస్థీకరణ, ఓటర్ల నమోదు, తొలగింపుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా సర్దార్ గౌతులచ్చన్న 114వ జయంతి వేడుకలు



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** కావలి డివిజన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవుడు, కార్మిక శ్రేయోభిలాషి సర్దార్ గౌతులచ్చన్న 114వ జయంతి సందర్భంగా కావలి ట్రంకురోడ్డులోని ఆయన కాంస్య విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్రోద్యమంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన సర్దార్ గౌతులచ్చన్న జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా వుందని జోహార్ గౌతులచ్చన్న, అమరరహే అంటూ నివాదాలు చేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ గౌడ సంఘం అధ్యక్షులు పందిటి పెనుగొండయ్య గౌడ్, డివిజన్ కార్యదర్శి ఉప్పాల శీనుగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు తుళ్ళూరు శ్రీనివాసులు గౌడ్, ఎంపిటిసి జంపాని శ్రీను గౌడ్, జిల్లా గౌడ సంఘ నాయకులు యం.యస్.గౌడ్, బిసి నాయకులు గండికోట వెంకటేశ్వర్లు, బడుగు వెంకయ్య గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు ఉప్పాల లక్ష్మీప్రసాద్ గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తిరగాబత్తిన సురేష్‌గౌడ్, పరుచూరి మాలకొండరావు గౌడ్, కావలి డివిజన్ గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ సూర్యుడు పి.నారాయణమూర్తిని కలిసిన పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్



**కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త** విప్లవ సూర్యుడు, విలక్షణ నటుడు, హీరో, విప్లవ గీతాల గాయకుడు పి.నారాయణమూర్తి కావలి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, పొబ్బా సాయి విఠల్, కామిశెట్టి మురళీకృష్ణ, జడ్డా చిన్న వెంకయ్య, ఫ్యాన్స్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కావలి నియోజకవర్గంలోని పలు విషయాలపై వారు చర్చించుకున్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కాటంరెడ్డి దినేష్‌రెడ్డి



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్ కాలనీ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన రిక్షా కార్మికుడు తూపిలి వెంకటరమణయ్య బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. కుటుంబం పోషణదారుడు మరణించడంతో అతని భార్య పనిచేయని స్థితిలో ఉన్నందున దహన సంస్కారాలకు సైతం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక వైసీపీ నాయకుడు డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు వెంటనే ఆయన స్పందించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇందుకు ఆ కుటుంబ సభ్యులు దినేష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, వార్డు సభ్యులు నాగమ్మ, సచివాలయ కన్వీనర్ తులసి, మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్‌లు ఉన్నారు.

## చేజర్ల పరామర్శ



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజా మహేంద్ర ఇటీవల శివైక్యం చెందారు. ఈ మేరకు బుధవారం కోనమ్మతోట లోని వారి నివాసంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవికుమార్, విజయ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రతీ ఉద్యోగికి బదిలీలు తప్పవు



కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త : ప్రభుత్వంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పవని , అయితే పనిచేసే చోట వారు చేసిన మంచి పనులే శ్రీరామరక్షగా ఉంటాయని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉద్యోగులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే ప్రతి ఉద్యోగికి ఎక్కడైనా ఇటువంటి సన్మానాలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీ అయిన ఫార్మాసిస్ట్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు దిలీప్, శ్రీధర్, సూర్యవతి, స్టాఫ్ నర్స్ జయశీలలను పూలమాల, శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని పొగతోట బీసీ సంఘం కార్యాలయంలో బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర సీనియర్ బీసీ నేత ఉదయగిరి నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం గౌతు లచ్చన్న చేసిన పోరాటాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఓటమి ఎరుగని నేతగా సర్దార్ గౌతు లచ్చన్న చరిత్ర సృష్టించారని కొనియాడారు. శాసనసభకు ఐదు సార్లు, ఒకసారి ఎమ్మెల్సీగా ఎంపికై పేద వర్గాల కోసం నిరంతరం తన గొంతుకను వినిపించారన్నారు. బీసీ సంఘ నేత కనకట్ల రఘురాం ముదిరాజ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన కాంస్య విగ్రహాన్ని నెల్లూరు నగరంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేఎన్‌ఆర్‌టి అధినేత కుడుముల నాగేశ్వరరావు గౌడ్, కేఎన్‌ఆర్ రియాలిటీ మేనేజర్ అన్నం నాగరాజుగౌడ్, దద్దోలు రమణయ్యగౌడ్, మన్యంగౌడ్, పి.శ్రీరాములు, బత్తిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నా భూమి..నా దేశం



**రాపూరు, ఆగష్టు16ప్రభాతవార్త** మండలంలోని బోజ్జనపల్లి గ్రామ సమీపంలో వున్న శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పశుసంవర్ధక పాలిటెక్నిక్‌కళాశాలలో బుదవారం మేరీ మాటో.. మేరీ దేశో(నా భూమి..నా దేశం) కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగాఅమరవీరులకు, దేశ రక్షణ కోసం పోరాడే వీర జవాన్లకు, దేశ అభ్యున్నతికి విద్యార్థులు ప్రతిన పూనారు. ఈ ప్రతిజ్ఞలో2047 నాటిటికి మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చి దేశం యొక్క ఐక్యత, అభ్యున్నతికి కృషి చేస్తూ దేశరక్షణకు పాటు పడే జవాన్లను గౌరవించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఇందిర, ఆద్యపకులు డాక్టర్ శ్రీహరి, చంద్రశేఖర్, సిబ్బంది విశాలి, శివ, తదితరులు పాల్గోన్నారు.

## నెల్లూరులో ఎమ్మార్పిఎస్ ర్యాలీని జయప్రదం చేయండి

**రాపూరు, ఆగష్టు16ప్రభాతవార్త** ఈ నెల 20వ తేది జిల్లా కేంద్రమైన నెల్లూరులో నిర్వహించే ఎమ్మార్పిఎస్ మాదిగల చైతన్య ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిది గోవిందు రంగయ్య బుదవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల20వ తేది అదివారం సాయంత్రం 3 గంటలకు నెల్లూరులోని ఎ.బి.యం కాంపౌండ్ నుండి విఆర్‌సి సెంటర్‌లోనిఅంబేద్కర్ విగ్రహం వరకు ఈ మాదిగల చైతన్య ర్యాలీ జరుగుతుందన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని అరు మండలాలనుండి ఆధిక సంఖ్యలో మాదిగలు పాల్గోని మాదిగల ఆస్దిత్వాన్ని ఆత్మగౌరవాన్ని మాదిగలకు రాజకీయ ప్రాధాన్యతను సాధించుకోవాల్సిన భాద్యత ప్రతి మాదిగ బిడ్డ మీద వున్నట్లు ఆయన తెలిపారు.

## గడగడపకు కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**ఉదయగిరి ఆగష్టు 16 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తిరుమాలపురం పంచాయితీలో గల దుంపవారిపల్లి గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయనను అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. గడగడపకు తిరిగి మహిళల నుండి జగనన్న ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. జగనన్న సంక్షేమపథకాలు మాకు అందుతున్నాయని మేము వచ్చే ఎన్నికలలో జగనన్న ప్యాను గుర్తుకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని మహిళలు తెలిపారు. అనంతరం అక్కడే వున్న జానకమ్మ కాలనీని సందర్శించి అక్కడి ప్రజలకు త్రాగునీటి సమస్య రోడ్డు సమస్య తీర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. గుడి నరవ గ్రామాన్ని గడపగడప కార్యక్రమంలో భాగంగా అక్కడ ప్రజలతో మమేకమై సమావేశం నిర్వహించారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విచారణ చేసి సంబందిత అధికారులకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమానికి మహిళలు, వైసిపి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు అంబటి బాస్కర్‌రెడ్డి, కృష్ణా, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## బడుగు వర్గాల విద్యాభివృద్ధికి గౌతులచ్చన్న కృషి ప్రశంసనీయం



**కావలి, ఆగష్టు 16 ప్రభాతవార్త** బడుగు వర్గాల విద్యాభివృద్ధికి సర్దార్ గౌతులచ్చన్న చేసిన కృషి ప్రశంసనీయమని టిడిపి నేతలు తెలిపారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై వున్న గౌతులచ్చన్న విగ్రహం వద్ద బుధవారం 114వ జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో టిడిపి కావలి పట్టణ, రూరల్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడారు. స్వాతంత్రోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతులచ్చన్న అని తెలిపారు. ఆయన సిద్ధాంతాల బాటలో తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందన్నారు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం కల్పించిన మహనీయుడు లచ్చన్న అన్నారు. జమిందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా గౌడ చరిత్ర కల్గిన ఒక మంచి మనిషిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. జోహార్ గౌతులచ్చన్న అమరరహే గౌతులచ్చన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మాజీ మండల అధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు బడుగు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి బూసి రవి, గోపాల్, ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మొర్ల సురేష్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుళ్ళూరు సుధాకర్, పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఏటూరి శివ, టిడిపి నేతలు ఉప్పాల మాలకొండయ్య, ఆలపాక రవి, ద్రోణాదుల వెంకట్రావు, ప్రళయకావేరి మల్లికార్జున, షేక్ రఫీ అహ్మద్, కొల్లూరు అశ్వని, ఉప్పాల శ్రీనివాసులు, తుళ్ళూరు శ్రీనివాసులు, గుర్రం సునీల్, ఉప్పాల దినేష్, బండ్ల తిరుపతి, మొర్ల తిరుపతిస్వామి, షేక్ రఫీ, నాసిన ప్రసాద్, వాయిల మస్తాన్, కనకయ్య, గోసు రవియాదవ్, కుడుముల దాస్, దద్దాల ప్రభాకర్, కోర పొట్టయ్య, పోసిన శ్రీనివాసులు, జంపాని రమేష్, గొట్టిపాటి రాము, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరిమొక్కల పెంపకం పరిశీలన



**ఇందుకూరుపేట, ఆగష్టు 16, ప్రభాతవార్త** మండలంలోని గుడిపల్లిపాడు ఉద్యానవన క్షేత్రాన్ని డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం బోర్డు మెంబరు శ్రువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిపల్లిపాడులోని ఉద్యానవన క్షేత్రాభివృద్ధికి, ఉద్యానవన రైతులను ప్రోత్సహిస్తామని తెలియజేశారు. కొబ్బరి మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఇక్కడ ఉద్యానవన అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి వాటికి అవసరమైన నిధులు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. అలాగే రైతులకు అవసరమైన వ్యవసాయ యాంత్రీకరణను కూడా సబ్సిడీ మీద అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, ఉద్యానవన అధికారులు రెడ్డి ప్రసన్న, విశాల్‌లు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో దళితులపై దాడులు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త** వైకాపా పాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని టీడీపీ దళిత నేతలు పేర్కొన్నారు. మండలంలోని విలుకానిపల్లి గ్రామంలో బుధవారం మండలంలోని దళిత నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైకాపా పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలపై ఏకరువు పెట్టారు. మండలంలోని చింతోపు గ్రామంలో స్థానిక సర్పంచ్ కుమారుడు టీడీపీకి చెందిన మహేంద్రపై హత్యాయత్నానికి పాల్పడితే ఇప్పటి వరకు పోలీసు విచారణలో అతి గతి లేదన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి జోక్యంతో కేసు రిజిష్టర్ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో నిత్యం అరాచకాలు, పోలీసు వేదింపులు అధికం కావడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాచర్లవారిపాలెంలో తన పార్టీకి చెందిన కాటారి కొండయ్య అంగడిని తొలగించారని పేర్కొన్నారు. కందమూరులో ఉదయగిరి నారాయణ కుటుంబాన్ని వేదింపులకు గురి చేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి మానవ హక్కుల సంఘం ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకున్నారని తెలిపారు. దళిత ప్రజాప్రతినిధులకు కూడా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తనను కూడా ఇబ్బంది పెట్టారని తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మాస్కుల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా చిత్రీకరించి హింసించారని తెలిపారు. ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర ఖాతాలకు జమ చేయడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా దళితులు తమ ఉపాధిని కోల్పోతున్నారని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అందరూ తీవ్రంగా ఖండించాల్సిన అవసరాన్ని వివరించారు. టీడీపీ ప్రభుత్వం పాలనలో దళిత వర్గాలకు సముచితస్థానం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దళిత సంక్షేమం దృష్టి పెట్టుకుని తిరిగి టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యదర్శి కొణతం రఘుబాబు సర్వేపల్లి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు ఇంగిలాల వెంకట చైతన్య, సర్వేపల్లి నియోజకవర్గ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు చింత సీతారామయ్య, ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఊటుకూరు అవినాష్, తోటపల్లి గూడూరు మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లు, దళిత నేతలు పైనం కోటేశ్వరరావు, అంతటి శ్రీనివాసులు, స్థానిక దళిత నేతలు ఉన్నారు.

## ఇండియన్ బుక్‌ఆఫ్‌రికార్డ్సులో " గండికోటకు చోటు "



**బుచ్చి ఆగష్టు 16ప్రభాతవార్త** 77 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సమయంలో 77 భారతజాతీయ ఉద్యమ ఘట్టాలు, 77 స్వా తంత్ర ఉద్యమ వీరుల గాథలు, 77 తెలుగుసాహితివేత్తల రచనా శైలి ,77 పర్యావరణ పరిరక్షణ నినాదాలు, 77 మంది ప్రతిభా మూర్తుల బయోగ్రఫీ తయారు చేయడం విద్యార్థులకు వివరడంతో బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ రామచంద్రాపురం ప్రాథమికోన్నతపాఠశాల ఉపాధ్యాయులు గండికోట సుధీర్‌కుమార్‌కి ఇండియన్ బుక్‌ఆఫ్‌రికార్డులో చోటు లభించింది. ఇప్పటికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, గ్లోరి బుక్‌ఆఫ్ రికార్డు, ఎక్సెలెన్సె బుక్ ఆఫ్‌రికార్డు, ఎలైట్ బుక్‌ఆఫ్ రికార్డ్సు, మార్వలెస్ బుక్‌ఆఫ్ రికార్డ్సు చోటు సంపాదించిన గండికోటను ఎంఇఒ ఎం దిలీప్‌కుమార్, బి.వి రత్నం ఉపాధ్యాయులు, యూనియన్‌నాయకులు అభినందించారు. రెండున్నార దశాబ్దాలుగా పిల్లలకు పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేదంపై అవహాన కలుగచేస్తున్నందుకు స్ఫూర్తి కెరటం పురస్కారం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బడిబయట పిల్లలు లేని సమాజంకోసం నిరంతరం శ్రమిస్తున్నందుకు ఇండియన్ హ్యూమనటీ అవార్డు కూడా అందజేశారు.

## రీ సర్వేను సద్వినియోగం చేసుకొండి



**వరికుంటపాడు, ఆగష్టు 16 ,ప్రభాతవార్త :** రెపటి నుండి మండలంలోని నారసింహాపురం రెవిన్యూ గ్రామంలో ప్రారంభం కానున్న భూముల రీ సర్వేను సద్వినీయోగం చేసుకోవాలని రీ సర్వే డిప్యూటి తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు. నారసంహాపురం గ్రామంలో బుధవారం రీ సర్వే గ్రామ సభను రీ సర్వే డిప్యూటి తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున నిర్వహించి రీ సర్వే ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే కు సంబందించిన అధికారులు ఏ రోజు ఏ రైతుకు సంబందించి సర్వే చేస్తారో ఒక రోజు ముందుగానే సమాచారం ఇవ్వడం జరుగుతుందని, రైతులు చూపించిన గట్లు ప్రకారమే సర్వే చేస్తామన్నారు. సర్వే అనంతరం రైతులు తమ భూములకు సంబందించిన భూ పత్రాలను అధికారులకు అందజేయాలనీ సూచించారు. కావున ఈ రెవిన్యూ గ్రామానికి సంబందించిన రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో విఆర్ఓ ఆంతోనిబాబు, విలేజ్ సర్వేయర్లు పవన్‌కళ్యాణ్ ,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## త్వరతిగతిన సర్వేను పూర్తిచేయండి



**వరికుంటపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఇంటింటా సర్వేను త్వరితి గతిన బిఎల్‌వో లు పూర్తి చేయాలనీ తహశీల్ధార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. స్థానిక కార్యాలయంలో బిఎల్‌వోల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలలో 10,504 గృహాలు ఉన్నాయనీ ,అందులో 25,990 మంది ఓటర్లు ఉండగా గత నెల రోజులుగా సాగుతున్న సర్వే ను ఇప్పటి వరకు 65 శాతం పూర్తి చేశారనీ మిగిలిన 35 శాతం ను వేగంగా పూర్తి చేయాలనీ సూచించారు. సర్వే చేయు సమయంలో మిక్కిలి జాగ్రత్తలు వహించాలని, పొరపాట్లకు తావు లేకుండా సర్వే చేయాలనీ బిఎల్‌వో లకు సూచించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున ,సీనియర్ సహాయకురాలు రమాదేవి, జూనియర్ సహాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 18వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' అన్న కార్యక్రమాన్ని బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఆయనను గజమాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి నాలుగేళ్ళ జగనన్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తున్న యువనేత సియం జగన్ అని తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు రాజకీయాలకు అతీతంగా అందజేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నకు అందరం అండగా వుందామని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకు మార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, కనమ ర్లపూడి వెంకట నారాయణ, కనపర్తి రాజశేఖర్, మండలి కృష్ణారావు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**మర్రిపాడు, ఆగస్ట్16ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కేతిగుంట వైసిపి నాయకుడు మోదేపల్లి రఘురామయ్య తల్లి రమణమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. బుధవారం కేతిగుంట గ్రామంలోని రఘురామయ్య నివాసానికి వెళ్ళి అతని తల్లి రమణమ్మ మృతిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రఘురామయ్యను ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట మండల వైసిపి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఎస్.మోహన్‌రెడ్డి , మండల నాయకులు పాల్గొన్నారు.

## కోవూరు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త :** కోవూరు పం చాయతీ పరిధిలోని 1వ సచివాలయ ప్రాంతంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కా ర్యక్రమానికి వచ్చిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డికి 16వ వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి మిత్రబృందం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ పాటూరు రోడ్డు ప్రాంతంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఇప్పటివరకు 79 సచివాల యాల పరిధిలో 93,136 గడపలు తిరగడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తున్నారని, కుల మతాలకు అతీతంగా పార్టీలు అనే బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వడంతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా తాము కూడా ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికీ ఏమేమి లబ్ది కలిగిదో తెలుసుకునేందుకు వీలు కలిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడప తిరిగి బుక్‌లెట్‌లను పం పిణీ చేశారు. ప్రతి దగ్గర పూల హారతులు, గుమ్మడికాయల దిష్టితో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి,ˇ, ఏపీఎం వెంకటస్వామి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకు మారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమా ర్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## కోవూరు ఎస్సైను అభినందించిన ఎమ్మెల్యే



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త** : కో వూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న డి. వెంకటేశ్వరరావు త్వర లో సీఐ గా బాధ్యతలు స్వీకరించబో తు న్న సంద ర్భాన్ని పురస్కరించుకుని బుధ వారం పచ్చి పాల అతిథి గృహంలో కో వూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు ని రంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడి మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎన్‌వికండ్రికకు ఎమ్మెల్యే రాక నేడే

**చేజర్ల, ఆగస్ట్16ప్రభాతవార్త:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం సాయంత్రం 4గంటలకు చేజర్ల మండలంలోని నూతక్కివారి కండ్రికకు , పడమటికండ్రిక గ్రామాల్లో పర్యటిస్తారని ఆయన కార్యాలయ సిబ్బంది తెలిపారు. మండలంలోని ఏటూరు సచివాలయ పరిధిలోనిఎన్.వి.కండ్రిక, పడమటికండ్రిక గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి అధికారులు, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు , ప్రజాప్రతినిధులు , వైసిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు హాజరు కావాలని వారు కోరారు .

## అనధికారికంగా మద్యం విక్రయాలు

**వింజమూరు, ఆగస్ట్16ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో స్వతంత్ర్య దినోత్సవం నాడు డ్రైడే అయినప్పటికీ విచ్చల విడిగా అనధికారికంగా మద్యం విక్రయాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిరాటంకంగా కొనసాగాయి. వీటిని నియంత్రించాల్సిన సెబ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకులకు రెడ్‌కార్పెట్ పరిచారనే విమర్శలు విన్పిస్తున్నాయి. మండలంలోని తమిదపాడులో 77వ స్వతంత్ర దినోత్సవం నాడు మద్యం విక్రయిస్తుండగా పోలీసులు దాడులు నిర్వహించగా 20మద్యం బాటిల్స్ దొరికాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. బెల్ట్‌షాప్ నిర్వాహకుడిని స్టేషన్‌కు తెచ్చి కేసు నమోదు చేయకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. సెబ్ అధికారులు కనీసం బెల్ట్ షాపులవైపు కన్నెత్తి చూడకపోవడం వలన పలు అనుమానాలకు తావిస్తోంది. ఏమారుమూల గ్రామాల్లో చూసినా మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ మూడుపువ్వులు-ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆగస్ట్ 15న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్ట్‌షాపులను మూసివేశారు. అయినప్పటికీ బెల్ట్ షాపుల ముసుగులో జోరుగా మద్యం విక్రయాలు జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్‌షాపులు వద్దని పదే పదే వేడుకుంటున్నా అధికారులకు చీమకుట్టినట్టుకూడా లేకపోవడం వలన వారి అక్రమార్జనకు చక్కటి దర్పణం పడుతుంది. కావున జిల్లా అధికారులు స్పందించి బెల్ట్‌షాపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. కాగా తమిదపాడు మద్యం బెల్ట్‌షాపులో దొరికిన మద్యం బాటిల్స్ గురించి మీడియా ప్రతినిధులు వింజమూరు పోలీసులను వివరణ కోరగా స్వతంత్ర్య దినోత్సవం నాడు రాత్రి తమిదపాడు గ్రామంలోని బెల్ట్‌షాపుపై దాడిచేసిన మాట వాస్తవమని కానీ 26మద్యం బాటిల్స్ దొరకలేదని, 15మాత్రమే దొరికాయని బెల్టుషాపు నిర్వాహకునికి ఆరోగ్యం సరిగా లేనందున అతన్ని హెచ్చరించి మరోసారి పట్టుబడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపామన్నారు.

## రెండు చోట్లా ఓడించినా పవన్ కళ్యాణ్‌కు బుద్ధి రాలేదు



**కోవూరు , ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో 2019లో జరిగిన ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసినా ప్రజలు తన్ని తరిమేశారని అటువంటి వ్యక్తిని రానున్న 2024లో ప్రజలే భూస్థాపితం చేస్తారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. కోవూరులో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఛీకొట్టినా ఈ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వైసీపీ అక్రమాలపై ప్రజాకోర్టు నిర్వహిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళల రక్షణే జనసేన ప్రాధాన్యమని మాట్లాడిన పవన్‌కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు చేసుకుని వారిని తరిమేసిన నీవా ముఖ్యమంత్రి గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు. ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపు ఉంటే కేవలం చంద్రబాబు మాత్రమే నీ వైపు ఉన్నాడన్నారు. ఆయన దగ్గర నుంచి ఒక సూట్‌కేస్ తీసుకోవడం వైసీపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని తిట్టడం తప్ప ప్రజాకోర్టు నిర్వహించే అర్హత నీకెక్కడిది అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజలు మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నాలుగు పెళ్లిళ్లు చేసుకున్న నువ్వా మహిళలను రక్షించేది.. ఇదేనా భార్యకు ఇచ్చే విలువ, ప్రపంచంలో మహిళ అంటే ఒక శక్తి నవమాసాలు మోసి మరొకరికి జన్మనిచ్చిన మహిళల గురించి మాట్లాడే అర్హత నీకెక్కడిది అన్నారు. ఇప్పటివరకు రెండు లక్షల కోట్లకు పైగా సంక్షేమ కార్యక్రమాలకు విజయవాడలో బటన్ నొక్కితే పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వారి ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయన్నారు. ఇందులో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేదన్నారు. ఉదయం లేచింది మొదలుకుని జగన్‌మోహన్‌రెడ్డి మీద ప్రభుత్వం మీద విమర్శలు చేయడం తప్ప మీకు వేరే పనీపాట లేదన్నారు. చంద్రబాబుకు, పవన్‌కళ్యాణ్ ఇద్దరికీ రాజకీయ చరమగీతం పాడి ఇళ్లలో కూర్చోబెట్టే పరిస్థితి దగ్గరలో ఉందన్నారు. ఇప్పటికైనా అవాకులు చవాకులు మాని బుద్ధిగా ఉండాలని పవన్‌కళ్యాణ్‌కు హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, ˇ, ఏపీఎం వెంకటస్వామి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, ఉన్నారు.

## మార్కెట్‌లోకి మహీంద్రా ఓజా లైట్‌వెయిట్ ట్రాక్టర్స్

**నెల్లూరు, ఆగస్టు16 ప్రభాతవార్త-విద్య** తమ సంస్థ దేశంలోని వ్యవసాయ రంగానికి సంభందించిన విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చేందుకు అన్నీ రకాల వ్యవసాయ అవసరాలు తీర్చగలిగే ఏడు లైట్‌వెయిట్ 4వీల్‌డ్రైవ్ ట్రాక్టర్స్‌ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ డివిజన్ సిఈఓ విక్రమ్‌వాఫ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాక్టర్‌డిజైన్ మరియు ఇంజన్‌లో ఓజా గణనీయమైన మార్పులు చేయటం జరిగిందన్నారు. ఓజా ను జపాన్‌లోని బిత్సు బిషి మహీంద్రా అగ్రికల్చర్ మెషినరీ సహకారంతో అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. సుమారు 6 ఖండాల్లో ఓజా విభిన్న మార్కెట్‌ను కలిగి ఉందన్నారు. ఓజా ఏడు ఉత్పాదనలను విడుదల చేసిందని, ఇంటెలిజెన్స్ ప్యాక్, ఉత్పాదక ప్యాక్, ఆటోమేషన్ ప్యాక్‌లలో ఈ వాహనాలు లభిస్తాయన్నారు. సబ్‌కాంపాక్ట్, కాంపాక్ట్, స్మాల యుటిలిటి పై తమ సంస్థ ఈ వాహనాలను ఆవిష్కరించటం జరిగిందన్నారు. ఈ వాహనాల ఇంజన్ సామర్థ్యం 20హెచ్‌పి నుండి 40హెచ్‌పి వరకు ఉంటాయన్నారు. దేశ వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు తాము తయారు చేసిన నూతన వాహనాలు 25 శాతం వాటాను ఆక్రమించనున్నాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికే వీటిలో కొన్ని వాహనాలను మార్కెట్‌లోకి విడుదల చేయగా, మిగిలిన మెడల్స్‌ను అక్టోబరు నుండి అందుబాటులోని తీసుకురానున్నామని పేర్కొన్నారు. తమ ఇతర వాహనాల మాదిరిగానే ఓజా వాహనాలను కూడా ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జీతాలు పెంచిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదే



**కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త** ఉద్యోగులకు జీతాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి నివాస ప్రాంగణంలో బుధవారం ఉద్యోగులు ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సియం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడారు. ఉద్యోగులకు 23 శాతం జీతం పెంచారన్నారు. 4 వేల మంది పైచిలుకు సెల్ఫ్ ఎంప్లాయిస్‌కు జీతాలు పెంచడం హర్షణీ యమన్నారు. ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన



సైదాపురం ఆగష్టు 16 ప్రభాతవార్త రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చీకవోలు గ్రామ సచివాలయం పరిధిలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఆయన వెళుతు జగనన్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లెట్ అందించారు. అలాగే ప్రజలు చెబుతున్న సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, తహసిల్దారు శ్రీనివాసులు, వైస్ ఎంపిపి కత్తి ఈశ్వరమ్మ, గ్రామసర్పంచ్ బట్టా వెంకటయ్య, వైసిపినాయకులు సింహా వివేక్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గంగార్‌రెడ్డి, శంకర్‌రాజు, గుంటమడుగు శ్రీనివాసరాజు, ప్రభాకర్‌రెడ్డి, అభిరాజు, రాంగోపాల్‌రెడ్డి, వరప్రసాద్, కమలపూడి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలను ప్రాముఖ్యత



**ఉలవపాడు, ఆగస్టు16, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉలవపాడు మండలపరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో నగదు రహిత లావాదేవీలను జరపవలనని మండల అభివృద్ధి అధికారి ఎల్.చెంచమ్మ తెలి పారు. మండలంలోని మన్నేటికోట గ్రామ పంచాయతీలోనగదు రహిత లావాదేవీలను మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభిం చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, కరేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి, భీమవరం పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలమర్రిలో గడపగడపకు మన ప్రభుత్వం



**అనంతసాగరం, ఆగస్ట్ 16ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కష్టపడుతున్నారని ,దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన సాగిస్తు సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతసాగరం మండలం చిలకలమర్రి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు , ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ముఖ్యమంత్రి ప్రతి గడపలో అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ లబ్ధికరపత్రాలను వారికి అందజేశారు. చిలకలమర్రి సచివాలయ పరిధిలో సుమారు 10.79 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించి పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నారన్నారు. విద్యాభివృద్ధికి అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, రైతులకోసం రైతుభరోసా , మహిళలకు వైఎస్ఆర్ చేయూత , ఆసరా, జగనన్న చేదోడు, సున్నా వడ్డీ పథకాలను అందిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆయనకు ఓట్లు వేసి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపిపి పెయ్యల సంపూర్ణ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ కాపు,బలిజ,తెలగ,జేఏసి జిల్లా కన్వీనర్‌గా నరసింహ రాయల్



**నెల్లూరుటౌన్, ఆగస్టు16, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, జాయింట్ యాక్షన్ కమిటీ నెల్లూరు జిల్లా కన్వీనర్‌గా గంగిశెట్టి నరసింహ రాయల్‌ను నియమిస్తూ రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర జేఏసి మరియు మహిళా చైర్మన్ బోల్ల దేవి నాయుడులు నియమిస్తూ ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కాపుల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాపులందరూ సమైక్యంగా, ఐకమ త్యంగా ఉండేందుకు కృషి చేస్తూ రాజకీయంగా చైతన్యం కల్పించేందుకు పాటుపడతానని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తానన్నారు. కాపులందరూ ఒకే కుటుంబంగా మెలగాలని అందరికీ తాను ఆదర్శప్రాయంగా ఉంటానని ప్రమాణం చేస్తున్నానని ప్రకటించారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తనకు జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పజెప్పిన వారికి అందుకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడిన నేత గౌతు లచ్చన్న



**నెల్లూరు టౌన్, ఆగస్టు16, ప్రభాత వార్త** నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం నగరంలోని జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు పలమాలశ్రీహరి రావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్న తి కోసం పాటుపడిన వ్యక్తి అని స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి స్వేచ్ఛను తీసుకొచ్చిన మ హోన్నత వ్యక్తి అని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల కోసం మొదటిసారిగా బీసీ సంక్షేమ సంఘాన్ని స్థాపించిన వ్యక్తి అని కొనియాడారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఉద్యోగ పరంగా ఎదగాలి అంటే మొ దటిగా బడుగు బలహీన వర్గాల ఐక్యం కావాల్సి న అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రతి కాంట్రాక్ట్ వర్క్‌లో జనాభాప్రాతిపదికన ఆర్థికంగా బ్యాంకుల ద్వారా సహాయం చేస్తూ నేరుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు కాంట్రాక్టు పనులు ఇవ్వాలని అప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరావు, ఉపాధ్యక్షులు షేక్.నసీం, యువజన అధ్యక్షులు కిరణ్, నగర అధ్యక్షులు పి.వాసు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బావి వద్ద పారిశుధ్య పనులు



**వింజమూరు, ఆగస్ట్16ప్రభాతవార్త:** వింజమూరులోని రవిహైస్కూల్ సమీపంలో ఉన్న మంచినీటి బావి వద్ద బుధవారం స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఇఒపిఆర్‌డి , కార్యదర్శి శ్రీనివాసులు పారిశుధ్య పనులను చేయించారు. పట్ట ణం లోని ప్రధాన వాటర్‌ట్యాంక్‌కు నీ టిని సరఫరా చేసే బావి కావ దం తో ఆప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. బావి వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించి బావిలో బ్లీచింగ్ పౌడర్‌ను కలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైస్కూల్‌కు మినరల్ వాటర్ మిషన్ పంపిణీ



**వింజమూరు, ఆగస్ట్16ప్రభాతవార్త:** మండలం లోని కాటేపల్లి హైస్కూల్‌కు బుధవారం సినీ నటుడు మహేష్‌బాబు ఫ్యాన్స్, వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ జిలానీ విద్యార్థులకు మినరల్ వాటర్‌మిషన్ అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అభిమాన నటుడు మహేష్‌బాబు స్ఫూర్తితో జగనన్న సే వా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పాఠశాల విద్యార్థులకు తమ సొంత నిధులతో ఈ మిషన్ కొనుగోలు చేసి ఇచ్చారన్నారు. ప్రధానో పాధ్యాయుడు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ జిలానీ పలు సేవా కార్యక్రమాలు చేస్తుంటారని, తమ విద్యార్థులకు అవసరమైన కూలర్‌ను అందిస్తానని ఓ సందర్భంలో మాట ఇచ్చారని ఆ క్రమంలో ఈ మిషన్‌ను అంద జేశారన్నారు. ఉపాధ్యాయులు వనజాక్షి, విజయలక్ష్మి, సరళ, శ్రీనివాసులు , నాగేశ్వరరావ్, నర్సింహాచార్యులు , శివకుమార్, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మాధవ, వింజమూరు మండల వైసిపి కోషల్‌మీడియా కన్వీనర్ శివారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాడుపు సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి

**వరికుంటపాడు, ఆగష్టు 16 ,ప్రభాతవార్త** : వరికుంటపాడు గ్రామ పంచాయతీ లో పొదుపు సంఘాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ ,వాటిని వెంటనే పరిస్కరించేందుకు చొరవ చూపాలంటూ ఎపియం వైనారూత్ దృష్టికి సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ తీసుకువెళ్ళారు. స్థానిక ఎపియం కార్యాలయం లో ఎపియం ను కలిసిన సర్పంచ్ దిలీప్ కుమార్ తన పంచాయతీ పరిధిలో పొదుపు సంఘాలకు కొత్త లోన్లు మంజూరు, ఆసరా, సున్నావడ్డీ, లోకోస్ యాప్ ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా చూడాలనీ కోరారు.